తీన్మార్

teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

సరిహద్దు రాష్ట్రాల్లోని నివాసితుల కోసం కంట్రోల్ రూమ్

తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం

ములుగు | సంపుటి : 03 | సంచిక : 348 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 10 మే 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బాంబ్ బెదిరింపులు

గుర్తు తెలియని వ్యక్తి నుంచి అధికారులకు మెయిల్

సిటీలో ఎక్కడికక్కడ నిఘా పెంచిన పోలీస్ యంత్రాంగం

భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బాంబ్ బెదిరింపు కాల్ తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో బాంబు పెట్టామంటూ అధికారులకు మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.

భారత ఆర్మీ పోరాటానికి మద్దతుగా నిలవాలి

పిలుపునిచ్చిన తెలంగాణ దేవాదాయ శాఖ

దేవాలయాల్లో జవాన్లకు ప్రత్యేక పూజలు చేయాలని నిర్ణయం

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య గత వారం రోజులుగా ఉద్రిక్త వాతావరణ కొనసాగుతోంది. ఈ క్రమంలో భారత్ పాక్ లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చింది. దీంతో పాక్ భారత్ పై గురువారం సాయంత్రం ప్రతీకార చర్యకు దిగగా భారత ఆర్మీ బలంగా ఎందుర్కొనడమే కాకుండా దీటైన సమాధానం చెబుతుంది. ఈ క్రమంలో గత రాత్రి నుంచి పాక్ దాడులను భారత ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో తెలంగాణ దేవాదాయ శాఖ కీలక నిర్ణయం

మిగతా 2 లో

డిఫెన్స్ ఫండ్ కు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నెల వేతనం విరాళం

ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టితో చర్చించిన సీఎం

తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్): పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2 లో

సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రం అలర్ట్

రాష్ట్రాల ప్రభుత్వ సీఎస్‌లకు కేంద్ర హోంశాఖ లేఖ

సివిల్ డిఫెన్స్ చట్టంలో 11వ రూల్ వినియోగించాలి

02

జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

ప్రెస్ అకాడమీని తిరిగి ఓపెన్ చేస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

.. వివరాలు 2లో

02

ఆర్మీ చీఫ్ అధికారాలను విస్తరిస్తూ కేంద్రం కీలక నిర్ణయం

సిబ్బందిని పిలవడానికి అధికారం కల్పిస్తూ ఉత్తర్వులు

టెరిటోరియల్ ఆర్మీలో ఉన్న ప్రముఖులు, సెలబ్రిటీలు

ఫ్యాన్స్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ గుడ్‌న్యూస్

టికెట్ డబ్బులను రీఫండ్ చేయనున్న ఎస్ఆర్‌హెచ్

మ్యాచ్ రద్దు అయిన నేపథ్యంలో నిర్ణయం

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): ఫ్యాన్స్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ గుడ్‌న్యూస్ చెప్పింది. నేడు ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు అయిన విషయం తెలిసిందే. దీంతో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాచ్ చూడటానికి టికెట్ కొనుగోలు చేసిన వారికి టికెట్ డబ్బులను రీఫండ్ చేయనున్నట్లు ఎస్ఆర్‌హెచ్ తెలిపింది. ఈ

మిగతా 2 లో

ఘనంగా జరుగనున్న మిస్ వరల్డ్ ఓపెనింగ్ సెర్మనీ

అందాల పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఉత్సాహంగా రిహార్సల్స్‌లో పాల్గొన్న పోటీదారులు

02



సరిహద్దుల్లో ఉద్రిక్తత నేపథ్యంలో..

కొత్త స్టాటజీలతో సైబర్ నేరగాళ్లు

ఎక్స్ వేదికగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ పోస్ట్

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): భారత్, పాకిస్తాన్‌ల మధ్య తాజాగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇదే అదునుగా భావించిన సైబర్ నేరగాళ్లు ప్రజలను మాయ చేసి డబ్బులు దోచేందుకు

మిగతా 2 లో

02

మధ్యాహ్నం వరకు మండుటెండలు.. సాయంత్రం వానలు

కొనసాగుతున్న భిన్న వాతావరణ పరిస్థితులు

తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ మరోసారి హెచ్చరికలు

భారత సైన్యం ధైర్యం, త్యాగానికి సెల్యూట్ చేద్దాం

పిలుపునిచ్చిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి

తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్): భయంకరమైన శత్రువుల నుంచి దేశాన్ని రక్షిస్తున్న భారత సైనికుల ధైర్యానికి వందనం అని దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి పేర్కొన్నారు. భారత సాయుధ దళాల

మిగతా 2 లో

ఆపరేషన్ సిందూర్‌పై కల్నల్ సోఫియా ఖురేషీ కీలక వాఖ్యలు

పాక్ ప్రయోగించిన డ్రోన్ శిథిలాల కింద జరుగుతోన్న పరిశీలన

డ్రోన్‌లు టర్కీకి చెందినవిగా అనుమానం

భారత్ ప్రతిదాడిలో పాకిస్తాన్ కు తీవ్ర నష్టం

02

శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బాంబ్ బెదిరింపులు

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): భారత్, పాక్ ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు బాంబ్ బెదిరింపు కాల్ తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తి నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో బాంబు పెట్టామంటూ అధికారులకు మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరగనున్న నేపథ్యంలో విదేశాల నుంచి పోటీదారులు వస్తుండటం మరోవైపు ఆపరేషన్ సిందూర్‌తో ఉద్రిక్తత నెలకొనడంతో ముందస్తు చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లో హై అలర్ట్ ప్రకటించారు. పోలీస్ యంత్రాంగం సిటీలో ఎక్కడికక్కడ నిఘా పెంచింది. నగరంలో జనసామర్థ్య ప్రదేశాలైన ఎల్బీ నగర్, వనస్థలిపురంలో రాచకొండ డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ముమ్మర తనిఖీలు చేపట్టింది. చాలా కాలంగా ఒకే చోట పార్క్ చేసిన వెహికల్స్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బస్సుల్లో సోదాలు చేపట్టారు. అనుమానస్పదంగా కనిపిస్తే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నేటి నుంచి హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులతో హైలెవల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు భారీ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ పోటీదారులు విడిది చేసే కేంద్రాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు.

సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో కేంద్రం అలర్ట్

తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్): సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తారా స్థాయికి చేరిన నేపథ్యంలో కేంద్రం అలర్ట్ అయింది. దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు (సీఎస్‌లకు) కేంద్ర హోంశాఖ లేఖ పంపించింది. అన్ని రాష్ట్రాలు సివిల్ డిఫెన్స్ చట్టంలో 11వ రూల్ వినియోగించాలని లేఖలో పేర్కొన్నారు. అత్యవసర పరికరాలు కొనేందుకు సీఎస్‌లకు అధికారం ఇచ్చారు. అవసరమైతే అత్యవసర అధికారాలు వినియోగించుకోవాలని సూచనలు చేశారు. మరోవైపు భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని 14 ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, కూకట్‌పల్లి, నాంపల్లి, హైదరాబాద్ సెంట్రల్ బస్‌స్టేషన్, ట్యాంక్‌బండ్‌తో పాటు ఏపీలోని తిరుమల, విశాఖ ఆర్కే బీచ్, విజయవాడ రైల్వేస్టేషన్, విజయవాడ బస్‌స్టాండ్, ఎంజీ రోడ్‌లో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. హైదరాబాద్ అంతా కూడా అలర్ట్ జోన్‌లో ఉంది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షణ కొనసాగుతోంది. డీజీ స్థాయి అధికారి హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలోనే సూచనలు వెళ్తున్నాయి. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌లను నమ్మవద్దని పోలీసులు, ప్రభుత్వం ఇచ్చే అధికారిక సమాచారాన్నే నమ్మాలని పోలీసులు చెబుతున్నారు.

మధ్యాహ్నం వరకు మండుటెండలు.. సాయంత్రం వానలు

తెలంగాణ బ్యూరో, మే 09 (తీన్మార్ న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మండుటెండలు ఉండగా సాయంత్రం వానలు పడుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఈ క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. శుక్రవారం నుంచి మరో నాలుగు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడొచ్చని వివరించింది. శుక్రవారం ఉత్తర తెలంగాణ మినహా మిగతా అన్ని జిల్లాలకు వర్షాల నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. తెలంగాణలోని పలు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన, మోస్తరు నుంచి తేలిక పాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నేపథ్యంలో 33 జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మూడు రోజులు తెలంగాణలో వర్షాలు కురవనున్నట్లు పేర్కొంది. రేపు పలు జిల్లాలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలలో వర్షాలు కురుస్తాయని తెలిపారు. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు పిడుగులు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఆపరేషన్ సిందూర్‌పై కల్నన్ సోఫియా ఖురేషీ కీలక వాఖ్యలు

న్యూ ఢిల్లీ, మే 09 (తీన్మార్ న్యూస్): ఆపరేషన్ సిందూర్‌పై కల్నన్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ కీలక అప్డేట్ ఇచ్చారు. శుక్రవారం మరోసారి ఢిల్లీలో వీరు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువారం రాత్రి పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాకిస్తాన్ దాడులకు తెగబడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు మొత్తం 36 చోట్ల ఎటాక్ చేసింది. ఈ దాడులను గమనించిన భారత సైన్యం వెంటనే అప్రమత్తమైంది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో సమర్థవంతంగా తిప్పికొట్టింది. ప్రస్తుతం పాక్ ప్రయోగించిన డ్రోన్ శిథిలాల కింద పరిశీలన జరుగుతోంది. ఆ డ్రోన్‌లు టర్కీకి చెందినవిగా తెలుస్తోంది. బటిండా సైనిక స్థావరంతో పాటు కశ్మీర్‌లోని తంగ్దర్, యురీలో కూడా దాడికి ప్రయత్నం చేశారు. భారత్ చేసిన ప్రతిదాడిలో పాకిస్తాన్ చాలా తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ పౌర విమానాలను కవచంగా ఉపయోగించుకొని దాడి చేస్తోంది. భారత గగనతలంలోకి పాకిస్తాన్ డ్రోన్లు, యుద్ధ విమానాలు వచ్చాయి. ప్రతిదాడుల విషయంలో భారత్ సంయమనం పాటించింది. భారత మిలిటరీ లక్ష్యాలను పాకిస్తాన్ టార్గెట్ చేసింది. 300- 400 డ్రోన్లతో పాక్ దాడికి ప్రయత్నించింది. వాటిని సమర్థవంతంగా కూల్చేశామని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ స్పష్టం చేశారు.

ఆర్మీ చీఫ్ అధికారాలను విస్తరిస్తూ కేంద్రం కీలక నిర్ణయం

న్యూ ఢిల్లీ, మే 09 (తీన్మార్ న్యూస్): భారత్- పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఆర్మీ చీఫ్ అధికారాలను విస్తరిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టెరిటోరియల్ ఆర్మీలోని అందరు అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలవడానికి అధికారం కల్పిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దేశానికి క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఈ టెరిటోరియల్ ఆర్మీలో చాలామంది ప్రముఖులు, సెలబ్రిటీలు ఉన్నారు. టీమిండియా మాజీ క్రికెటర్ సచిన్ టెండుల్కర్, మాజీ కెప్టెన్లు ఎంఎస్ ధోని, కపిల్ దేవ్, షూటర్ అభినవ్ బింద్రా, అనురాగ్ ఠాకూర్, సచిన్ పైలట్, మళయాలం యాక్టర్ మోహన్ లాల్, నానా పటేకర్ తదితరులు ఉన్నారు.

ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నాం

రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి మెరుగైన సేవలను అందించడానికి రాష్ట్రంలో భూములకు సంబంధించి అనేక పంచాయితీలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 402 మంది సర్వేయర్లు సరిపోరని, మరికొంత మంది సర్వేయర్ల అవసరమవుతారన్నారు.

దీనిని దృష్టిలో పెట్టుకుని ఒకవైపు లైసెన్స్ సర్వేయర్లను తీసుకోవడం, మరో వైపు సర్వే విభాగంలో ఖాళీగా ఉన్న సర్వేయర్ పోస్టులు భర్తీ చేయడం ఇంకో వైపు భూముల సర్వేకు అవసరమైన అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. శుక్రవారం సచివాలయంలో సర్వే, సెటిల్మెంట్, ల్యాండ్ రికార్డ్స్ శాఖపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి మండలం, పట్టణంలో భూ విస్తరణ, భూ లావాదేవీలను బట్టి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని వెల్లడించారు.

అర్హులకు శిక్షణ

లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గలిగిన అభ్యర్థుల నుంచి ఈ నెల 17 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి, కనీసం 60% మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటీఐ నుంచి డ్రాఫ్ట్స్ మన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన విద్యార్హత కలిగి ఉండాలన్నారు. శిక్షణ ఫీజు ఓసీ అభ్యర్థులకు రూ.10 వేలు, బీసీ అభ్యర్థులకు రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.2500 చెల్లించవలసి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో 50 పని దినాల్లో తెలంగాణ అకాడమి(ల్యాండ్ ఇన్ఫర్మేషన్ & మేనేజ్మెంట్) ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ మొత్తం ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి వీలైనంత త్వరగా లైసెన్స్ సర్వేయర్ల సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఘనంగా జరుగనున్న మిస్ వరల్డ్ ఓపెనింగ్ సెర్మనీ

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ పోటీలకు సర్వం సిద్ధమైంది. నేడు గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా ఓపెనింగ్ సెర్మనీ జరుగనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పోటీల నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భద్రతను పటిష్టంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఇప్పటికే మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి 109 దేశాలకు చెందిన పోటీదారులు, ప్రతినిధులు, ఆహ్వానితులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రోజున పోటీదారులు ఉత్సాహంగా రిహార్సల్స్‌లో పాల్గొన్నారు. అందాల భామలు స్టేజ్‌పై తమ ప్రతిభకు తగిన కార్యక్రమాలను ఎంపిక చేసుకొని ప్రాక్టీస్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా, మిస్ వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సైబరాబాద్ జాయింట్ సీపీ గజరావ్ భూపాల్ తెలిపారు. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీదారులు బస చేస్తున్న హోటళ్ల వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఎక్కువ మంది బస చేస్తున్న ట్రిడెంట్ హోటల్ వద్ద నాలుగంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీవీఐపీ కేటగిరీని బట్టి వారు బస చేస్తున్న పరిసరాలను గ్రీన్‌జోన్, రెడ్ జోన్‌గా విభజించామని చెప్పారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

హైదరాబాద్, మే 09 (తీన్మార్ న్యూస్): జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, ప్రెస్ అకాడమీని తిరిగి ఓపెన్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నాంపల్లి లోని ప్రెస్ అకాడమీలో జర్నలిస్టు కుటుంబాలకు పెన్షన్, ఎక్స్ గ్రేషియాకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామరెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో చనిపోయిన, అనారోగ్యం బారిన జర్నలిస్టు కుటుంబాలకు చెక్కులను అందజేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజానికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు. ఇక విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫీక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని, జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ. 22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000 లతో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000 ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000 ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుందని, ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000 లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు.

భారత ఆర్మీ పోరాటానికి మద్దతుగా నిలవాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత ఆర్మీ పాకిస్తాన్ తో ధైర్యంగా చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రోజు అన్ని దేవాలయాల్లో భారత జవాన్లకు మద్దతు ఇచ్చే విధంగా ప్రత్యేక పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే భారత ఆర్మీ జవాన్లకు మద్దతుగా చేసే ఈ ప్రత్యేక పూజల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కోరింది. అలాగే దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న అన్ని దేవాలయాల్లో 6ఏ, 6 బీ విభాగాల్లో పూజలు చేయాలని సూచించింది. అయితే ఇది పూర్తిగా ఆయా దేవాలయాల పూజారులు, స్థానికుల ఇష్టంతో కూడుకుందని, పూర్తిగా స్వచ్ఛందమని దేవాదాయ శాఖ పేర్కొంది.

డిఫెన్స్ ఫండ్‌కు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నెల వేతనం విరాళం

మొదటి పేజీ తరువాయి

భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. కాగా, భారత్-పాక్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. జమ్మూలో పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్తాన్, పీవోకేలో ఉన్న ఉగ్రస్థావరాలపై ఎయిర్‌స్ట్రైక్ చేసిన విషయం తెలిసిందే. దీంతో పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వుతోంది. భారత్ సరిహద్దు ప్రాంతాల్లో కాల్పులకు తెగబడుతోంది. డ్రోన్ల సహాయంతో భారత సైనిక స్థావరాలపై దాడి చేసేందుకు ప్రయత్నించింది. అందుకు భారత్ సైతం దాడులను సమర్థవంతంగా తిప్పి కొడుతోంది.

సరిహద్దుల్లో ఉద్రిక్తత నేపథ్యంలో..

మొదటి పేజీ తరువాయి

రెడీగా ఉన్నారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త స్ట్రాటజీలతో ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎక్స్ వేదికగా శుక్రవారం టీజీఎస్ఆర్టీసీ ఎండీ, వీసీ సజ్జనార్ పోస్ట్ చేశారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త దందాకు తెరలేపారని వీసీ సజ్జనార్ పేర్కొన్నారు. ఆర్మీ అధికారులమంటూ సందేశాలు పంపుతూ అందిన కాడికి దండుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి నకిలీ ఆర్మీ అధికారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, డొనేషన్ సందేశాలను నమ్మి డబ్బు చెల్లిచకండని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ దోస్త్ ఫోటోను సజ్జనార్ షేర్ చేశారు. అందులో కేంద్ర బలగాల పేరుతో ఫేక్ డొనేషన్స్ సేకరిస్తారు. డొనేషన్ రిక్వెస్ట్ వస్తే చేసే ముందు వెరిఫై చేసుకోవాలని సూచించారు. ఫేక్ డొనేషన్ రిక్వెస్ట్ అనిపిస్తే దాన్ని రిపోర్ట్ కొట్టాలని, cybercrime.gov.inకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఫ్యాన్స్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి

మేరకు ఎక్స్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్ వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఐపీఎల్ 2025 తక్షణమే నిలిపివేశారు. టికెట్ వాపసు వివరాలు త్వరలో తెలియజేస్తాము' అని ఎస్ఆర్‌హెచ్ పేర్కొంది. కాగా, భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2025 ను బీసీసీఐ నిరవధిక వాయిదా వేసింది. ఆటగాళ్ల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ శుక్రవారం ప్రకటించింది. దాదాపు వారం రోజుల పాటు జరిగే అన్ని మ్యాచ్‌లు వాయిదా వెయనున్నట్లు వెల్లడించారు. ఇక, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ విషయానికి వస్తే ఐపీఎల్-2025 పోటీల నుంచి బయటకు వచ్చేసింది. ఈ ఏడాది ఆరెంజ్ ఆర్మీ అపజయాలు చవి చూడటంతో ప్లేఆఫ్స్ ఎంసుకు వెళ్లలేకపోయింది.

భారత సైన్యం ధైర్యం, త్యాగానికి సెల్యూట్ చేద్దాం

మొదటి పేజీ తరువాయి

అప్రతిహత ధైర్యం, త్యాగానికి సెల్యూట్ చేద్దాం అని పిలుపునిచ్చారు. వారి పోరాటం భవిష్యత్తులో శాంతిని నిర్మించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో ఒక పోస్ట్ చేశారు. దీంతో పాటు ఆయన కొన్ని సూచనలు కూడా చేశారు. భారత సైన్యం ఫోటోలు, వీడియోలు తీయవద్దన్నారు. వాటిని షేర్ చేయవద్దని అలా చేస్తే శత్రువుకే సహాయం చేస్తున్నట్లవుతుంది అన్నారు నిర్ధారణ కాని వార్తలు లేదా పదంతులను కూడా సోషల్ మీడియాలో షేర్ చేయవద్దని సూచించారు. అలా చేసి అవసరంలేని గందరగోళం సృష్టించకండి. ప్రశాంతంగా ఉండండి. అప్రమత్తంగా ఉండండి. విజయం మనదే. జై హింద్.. అని ఆయన ఆ పోస్టులో పేర్కొన్నారు.

సరిహద్దు రాష్ట్రాల్లోని నివాసితుల కోసం కంట్రోల్ రూమ్

న్యూ ఢిల్లీ, మే 09 (తీన్మార్ న్యూస్): భారత్- పాకల మధ్య ఉద్రిక్తతల వాతావరణం పెరుగుతోంది. దీంతో సరిహద్దు రాష్ట్రాల్లో కేంద్రం హై అలర్ట్ ప్రకటించింది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. సరిహద్దు రాష్ట్రాలలోని తెలంగాణ నివాసితుల కోసం తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ సరిహద్దులో ప్రస్తుతం ఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సరిహద్దు రాష్ట్రాల్లో ప్రస్తుతం నివసిస్తున్న తెలంగాణ నివాసితులకు సకాలంలో సహాయం, సమాచారం, సేవలను అందించే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. నిరంతరాయంగా సేవలను నిర్ధారించడానికి కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని అధికారులు తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు. ఢిల్లీలోని కంట్రోల్ రూమ్ నంబర్లు ల్యాండ్‌లైన్: 011-23380556, వందన, రెసిడెంట్ కమిషనర్ ప్రైవేట్ సెక్రటరీ %౮% లైజన్ హెడ్ - మొబైల్: 9871999044 , హైదర్ అలీ నఖ్వీ, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడు - మొబైల్: 9971387500, జి. రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ - మొబైల్: 9643723157, సీహెచ్. చక్రవర్తి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మొబైల్: 9949351270 నెంబర్లలో సంప్రదించవచ్చని ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ తెలిపారు.

ఇందిరమ్మ నమూనా ఇంటి భవనం ప్రారంభోత్సవం

దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర ప్రతినిధి,మే09(తీన్మార్ న్యూస్) వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో ఇందిరమ్మ నమూనా ఇంటి భవనాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని అన్నారు. నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాల్లో 5 లక్షల రూపాయల నమూనా ఇందిరమ్మ ఇంటిని నిర్మిస్తున్నామని,వాటిని చూసి 5 లక్షల బడ్జెట్ లో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక కోసం ఆందోళన చెందవద్దని,తహసీల్దార్ అనుమతితో ఉచితంగా ఇసుక పొందవచ్చని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే సమయంలో పంచాయతీ సెక్రటరీ ఫొటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేస్తారని కావున ఇళ్లు కట్టుకునే వారు స్థానిక నాయకులకు, పంచాయతీ సెక్రటరీకి సమాచారం ఇచ్చి ఇండ్ల నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. నిర్మాణం ప్రారంభించిన తర్వాత దశలవారీగా నగదు అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నరేందర్‌గౌడ్‌కు తెలుగు భాష కవి ప్రశంస పత్రం

దేవరకద్ర ప్రతినిధి,మే09(తీన్మార్ న్యూస్) : త్యాగరాయ సభలో నిర్వహించిన తెలుగు భాషకు పట్టాభిషేకం కవి సమ్మేళనంలో పాల్గొన్నా వనపర్తి జిల్లా కొత్తకోట మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన నరేందర్ గౌడ్ ఆయన కవిత్వానికి మెచ్చి అభినందించి సన్మానించి ప్రశంస పత్రం అందజేసిన ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం,విద్యా మండలి వైస్ చైర్మన్ పురుషోత్తం,తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు రామకృష్ణ చంద్రమౌళి మరియు తెలుగు రాష్ట్రాల కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల ప్రచారాలను నమ్మొద్దు

ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

హనుమకొండ కేయు, మే 09 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త కొత్త కొటేషన్ లతో రంగు రంగు ప్లెక్సీ లతో పెద్ద పెద్ద హోర్డింగ్ లతో ఆకర్షించేలా ప్రైవేట్ విద్య సంస్థల మాయ ప్రచారాలను నమ్మి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు మోసపోవద్దని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. శుక్రవారం రోజున ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం దగ్గర మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో కనీస వసతులు పరిమిషన్ లేకున్న కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ తీసుకుంటున్న కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం చాలా బాధాకరం అని అన్నారు పుట్టగొడుగుల్లగా పుట్టుకోస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని మంద నరేష్ అన్నారు కొత్త కొత్త కోర్సులతో విద్యార్థుల తల్లిదండ్రులనీ ఆకర్షించి ప్రైవేట్ యాజమాన్యాలు అడ్మిషన్స్ చేయించుకొని తీరా తిరిగి చుస్తే ఆయా విద్యాసంస్థలలో అంతా దోళ్ళ అనేలా ఉన్నాయని విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇష్టరాజ్యాంగ విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసులు చేస్తూ ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను వేదిస్తున్న యాజమాన్యల మీద చర్యలు తీసుకోవాలని మంద నరేష్ అన్నారు లక్షల్లో ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు చదువు చెప్పకపోవడంతో చాలా మంది విద్యార్థులలో జూనియర్ కాలేజీలో ఫెయిల్ కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తూ అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడుపుతున్న ప్రైవేట్ యాజమాన్యాల మీద చర్యలు తీసుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీ ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఏబీఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్ భద్రన్న రమేష్ సాయి కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టులకు అండగా మీడియా అకాడమి

-రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

వనపర్తి, మే 09..(తీన్మార్ న్యూస్): అనారోగ్య కారణాలతో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమి అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాదులోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ప్రెస్ అకాడమీ మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు మంజూరి చేసిన ఆర్థిక సహాయ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

మరణించిన జర్నలిస్టుల కుటుంబాల కు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చెక్కులను, ప్రతినెల 3000 రూపాయల చొప్పున పెన్షన్, ఒకటి నుండి పదవ తరగతి లోపు విద్యాభ్యాసం చేసే పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు 1000 రూపాయల చొప్పున చెల్లించే ఉత్తర్వులను అందజేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచడంతోపాటు,మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులకు ప్రాధాన్యత ఇస్తామని మంత్రి చెప్పారు.చెక్కులు అందుకున్న వారిలో వనపర్తి జిల్లా కొత్తకోట మండలం శ్రీనివాసచారి, నారాయణపేటజిల్లా జర్నలిస్టులు యాదగిరి మహేష్ ,రాఘవేందర్, భూత్పూర్ మండలం రాములు,పెద్ద కొత్తపల్లి మండలం ఇస్మాయిల్, , గద్వాల కు చెందిన సుగేంద్రనాథ్, మానవపాడుకు చెందిన స్వాములు కుటుంబ సభ్యులు ఉన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రెస్ అకాడమీ నుండి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేసిన టి యు డబ్ల్యూ జే - ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడు కు జర్నలిస్టుల కుటుంబ సభ్యులు, ఉమ్మడి జిల్లా ఐజేయు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దిశ బ్యూరో ఇన్చార్జ్ సి నరసింహులు,వనపర్తి జిల్లా ఐజేయు నాయకులు బి. రాజు, విజయ్,రవికాంత్,మన్యం,వేముల తిరుపతయ్య, సూరంపల్లి గోపాల్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణ రెడ్డి, నాయకులు రఘు గడప, నక్క శ్రీనివాస్, ఆకుల రాజేష్, సంజీవ ప్రకాష్, విరోబా,నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ సుదర్శన్ రెడ్డి, కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మాలే రాజేందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి బొల్లం వెంకటస్వామి, భూత్పూర్ జర్నలిస్టు నాయకుడు యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 14న రామప్పకు పర్యటకుల అనుమతి లేదు

మిస్ వరల్డ్ పోటీ మహిళలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్): ఈ నెల 14వ తేదీన మిస్ వర్డ్ లో పాల్గొనే పోటీ మహిళలు వెంకటాపూర్ మండలంలోని పాలంపేటలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి సందర్శించనున్నారని, ఆరోజు రామప్ప సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి లేదని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 14వ తేదీ సాయంకాలం నాలుగు గంటల సమయంలో 30 నుండి 35 మంది సుందరీమణులు రామప్ప దేవాలయాని సందర్శించనున్నారని, దాదాపు మూడు గంటల పాటు రామప్పలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని, పాలంపేట గ్రామం వద్ద గల ఆర్చి లోపలికి మధ్యాహ్నం 2 తర్వాత ఎవరికి అనుమతి ఉండదని, పర్యాటకులకు నిలిపివేస్తామని వివరించారు. దాదాపు 5 కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలను ఎగుర్వేయడం నిషేధించడం జరిగిందని, రామప్ప దేవాలయం లోపల పాత్రికేయులు ఎలాంటి ఫోటోలు వీడియోలు తీయడానికి అవకాశం లేదని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లోనే పాత్రికేయులకు అనుమతి ఉంటుందని, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఏమాత్రం అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రామప్పను సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీ మహిళలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, సుందరిమనుల పర్యటన దృశ్య అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీ మహిళలు రామప్పను సందర్శించనున్న సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఆరోజు పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని వివరించారు. పలు దేశాలకు చెందిన సుందరీమణులు పర్యటిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ

మహబూబాబాద్ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలిస్తూ డిమాండ్ కనుగుణంగా ఉన్న కేంద్రాల వద్దకు లారీలను, డీసీఎం తదితర రవాణా సదుపాయాలను సిద్ధంగా ఉంచుకుంటూ వేగంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం జరుగుతుంది. క్లస్టర్ ఇన్చార్జులు, జిల్లా యంత్రాంగం కలెక్టర్, అదనపు కలెక్టర్ సూచనలు ఆదేశాల మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించి మళ్లీ అవసరం ఉన్నచోట రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. తొర్రూరు మండలం చర్లపాలెం, హరిపిరాల, తదితర కేంద్రాల నుండి జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, మరిపెడ క్లస్టర్ నుండి డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తూ ఎప్పటికప్పుడు కేంద్రాల నిర్వహణ రవాణా చేయు సందర్భంలో సమన్వయం చేస్తూ ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా సిబ్బందిని టెలిఫోన్ సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో ధాన్యాన్ని తరలించడం కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టారు. కాంట్రాక్టర్స్, హమాలీలు, రైతులతో సంబంధిత అధికారులు సమన్వయం చేస్తూ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం తరలించడం జరుగుతుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్స్ గన్ని, సంచులు, తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లను చేసి, పారదర్శకంగా వేగంగా ధాన్యం కొనుగోళ్ల చేస్తుంది. సహకార శాఖ, సివిల్ సప్లై, వ్యవసాయ, హార్టికల్చర్, ఐకెపి, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు సంబంధిత సిబ్బంది రైతులతో స్నేహపూర్వకంగా ఉంటూ కొనుగోళ్లు చేస్తున్నారు.

నేటి నుండి అధికారులు కాళేశ్వరంలో మకాం వేయాలి

అన్ని ఏర్పాట్లను సమీక్షించి పర్యవేక్షణ చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్): శనివారం నుండి అధికారులు కాళేశ్వరంలో మకాం వేసి, అన్ని ఏర్పాట్లను సమీక్షించి పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం కాళేశ్వరం దేవస్థానం ఈఓ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాల ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన స్టేజి, మైక్ ఇతర ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, సిబ్బందికి ఆహార ఏర్పాట్లపై పర్యవేక్షణకు విధులు కేటాయించిన అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఈఓ కార్యాలయంలో వైద్య సిబ్బందితో వైద్య సేవలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. మూడు షిప్టు లలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అత్యవసర మందు లు, ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉండాలని తెలిపారు. అత్యవసర సేవలకు మహాదేవపూర్ లో 30 బెడ్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అంబులెన్స్, 108 సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం వివిఐపి ఘాట్ గోదావరిలో నీటిమట్టం, టెంట్ సిటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. టెంట్ సిటీ వద్ద వర్షం వచ్చినా బురద కాకుండా భక్తులకు ఇబ్బంది లేకుండా గ్రావెల్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వైద్య ఆరోగ్య శాఖాధికారి దా మధుసూదన్, డిపిఓ వీర భద్రయ్య, ఆర్ అండ్ బి, పీఆర్ ఇంజినీరింగ్, దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటన లో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

అభ్యర్థుల అర్హతలు

ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్), డిప్లొమా (సివిల్), బి.టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత

దరఖాస్తు విధానం

దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను 2025 మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాల ద్వారా మాత్రమే రూ. 100/- చెల్లించి పొందవచ్చు.

దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ: 17.05.2025 (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే)

ఫీజు వివరాలు

OC అభ్యర్థులకు రూ.10,000/-

BC అభ్యర్థులకు రూ.5,000/-

SC/ ST అభ్యర్థులకు రూ.2,500/-

లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమని... అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని అట్టి ప్రకటన లో కలెక్టర్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9704443476, 9398987337 నంబర్లకు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

జాతీయ రహదారి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలి

రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన

హనుమకొండ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్): హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధి గుండా వెళ్తున్న 163జి గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో జాతీయ రహదారి 163జి, పురోగతి పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, సీజిఎం ఆర్వో శివశంకర్, వరంగల్ అదనపు కలెక్టర్ సంధ్యా రాణిలతో కలిసి జాతీయ రహదారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖల అధికారులతో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణలో మంచిర్యాల నుండి భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్ జిల్లాల మీదుగా ఖమ్మం నుండి విజయవాడ వరకూ (నాగపూర్ -విజయవాడ) నిర్మించే 163జి గ్రీన్ ఫీల్డ్ ఎకానమిక్ కారిడార్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, తదితర అంశాలపై జాతీయ రహదారుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన మాట్లాడుతూ రెండో దశ ప్రాజెక్ట్ లో భాగంగా హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి పరిధిలో జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణ కింద భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సరస్వతి పుష్కరాల తరువాత భూసేకరణ పనులను మరింత వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. భూసేకరణ పెండింగ్ లో ఉన్న ప్రాంతాల రైతులతో ఆర్డీఓలతో నిర్వహించి పరిహారం చెల్లింపునకు చర్యలు చేపట్టాలన్నారు. భూసేకరణలో భాగంగా రైతులతో అధికారులు మాట్లాడి పరిహారం చెల్లించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల శాఖ వరంగల్, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్లు దుర్గాప్రసాద్, దివ్య, ఆర్ అండ్ బీ ఎస్ ఈ నాగేంద్ర రావు, ఈఈ సురేష్ బాబు, ఆర్డీవోలు ఎన్. రవి, ఉమారాణి, సత్యపాల్ రెడ్డి రాథోడ్ రమేష్, నారాయణ, తహసీల్దార్లు, జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా శానిటేషన్ నిర్వహణ

అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

జనగామ జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్): పట్టణాన్ని ఎప్పుడు పరిశుభ్రం గా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం లో వివిధ అంశాల మీద సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. శానిటేషన్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండద్దని, పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి అయిన వెరిఫికేషన్ వివరాలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ లేని షాప్ లు ఒక్కటీ కూడ ఉండకూడదని, %ా=ా% ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్ లు జారీ చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో గల 154 మంది పారిశుద్ధ కార్మికులకు రెండు జతల యూనిఫామ్ లను,టవల్ లను అదనపు కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్వో లు, ఆర్ ఐ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

భారత సైన్యానికి సంఘీభావం తెలిపిన

ఆర్.జగదీశ్వర్ రెడ్డి వెల్టూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

పెద్దమందడి, మే09. (తీన్మార్ న్యూస్): ప్రపంచ శాంతికి విగాథంగా మారిన ఉగ్రవాదాన్ని కూకట వేళ్ళతో పెకిలించడమే భారత్ లక్ష్యం అని, వెలటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆర్.జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సైన్యం సింధూర్ పేరిట పాకిస్తాన్, పిఓకే ప్రాంతంలోని ఉగ్రవాద శిబిరాలపై జరిపిన ప్రతీకార దాడిని స్వాగతి చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. భారత సైనికులు చూపిన ధైర్యం, దేశంలోని ప్రతి పౌరుడికి గర్వకారణంగా ఉందని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రతిఘటించాలని, పెహల్గాం పై దాడికి పాకిస్తాన్ కు భారత సైన్యం సరైన సమాధానం చెప్పిందన్నారు. ఉగ్రముకలపై రుద్రతాండం చేయడంతో భారత్ సత్తా మరోసారి నిరూపణ జరిగిందన్నారు. పాకిస్తాన్ లోని ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా కేవలం ఉగ్రవాదులను లక్ష్యంగా దాడులు చేశారని హర్షం వ్యక్తం చేశారు. దేశమంతా ఏకతాటిపై నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. భారత్ సైన్యం నిర్వహించిన ఆపరేషన్ ను కేంద్ర మంత్రివర్గం తో పాటు, యావత్ భారత్ జాతి గుర్తు చేశారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్ లోని ఉగ్ర స్తావారాలపై సైన్యం మెరుపు దాడులు నిర్వహించడం ద్వారా భారత్ గట్టి హెచ్చరికలు జారీ చేసిందని అభిప్రాయపడ్డారు. దేశ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, భారత సైన్యం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశ రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వవలసిన అవసరం ఉందని ఆర్.జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

ధంసముతున్న అడవి సోమనపల్లి బ్రిడ్జ్

పట్టించుకోని అధికార బృందం

జయశంకర్ భూపాలపల్లి, మే 09 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి 16వ మండలం కొయ్యూరు మీదగా వెళ్తున్న ఆడియో సోమన్నపల్లి బ్రిడ్జి నిర్మాణంపై అధికారులు బ్రిడ్జి వేయాల్సిన సమయానికి పగుళ్లు తేలినచోట మరమ్మతులు చేస్తూ పూట గడిపేస్తున్నారు. మరమ్మత్తులు చేయడం వల్ల బ్రిడ్జికి ఏమాత్రం ఉపయోగం లేదు అధికారులు నిర్లక్ష్యం చేయకుండా బ్రిడ్జిపై వాహనాలు వెళ్ళదానికి ఇబ్బంది అవుతున్నాయి. చూస్తూనే ఉన్న పట్టించుకోవడం లేదు ఆ బ్రిడ్జిపై వెళ్లాలన్న వాహనదారులు గ్రామస్తులు అటు ఇటుపక్కల భయభ్రాంతులకు గురవుతున్నాడు ఎప్పుడు అవసరం అవుతుందో ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియక అధికారుల నిర్లక్ష్యం చేయకుండా మరమ్మత్తలతో మరమ్మతులు ఆపేసి వీలైనంత తొందరగా కొత్త బ్రిడ్జి వేస్తే బాగుండు అని ఇటు గ్రామస్తులు ఇటు వాహనదారులు మనసులో ప్రాణాలంటే ప్రభుత్వాలకు చిన్నచెబుకు ఏర్పడుతుంది ప్రాణాలు పోయినంక మీరు నిర్మించాలనుకున్న వృధాగా వేసినట్లు అవుతుంది. ఎలాంటి ప్రాణహాన్ని జరగక ముందే ప్రభుత్వంరవి సోమనపల్లి మానేరు పై కొత్త బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు వారి యొక్క ఆవేదన తెలియజేస్తున్నారు.

భద్రాచలం చెక్పోస్ట్ వద్ద 29.500 కేజీల గంజాయి పట్టివేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 09 (తీన్మార్ న్యూస్): ఒరిస్సా మల్కాన్ గిరి జిల్లా నుంచి హైదరాబాద్ కు కారులో గంజాయిని తరలిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు చెక్పోస్ట్ వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానం వచ్చినటువంటి కారును నిలిపి లోపల పరిశీలించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని బయటకు తీసి తూకం వేయగా29.500 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించినట్లు భద్రాచలం సిఐ రహీం ఉన్నిసా బేగం తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.14 లక్షల 50 వేలు ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసులో కడపకు చెందిన సాయి కృష్ణ, పవన్ రెడ్డి, హైదరాబాదుకు చెందిన శ్రీహరి అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. గంజాయితో పాటు కారును కూడా సీజ్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు. గంజాయిని పట్టుకున్న కేసులో అసిస్టెంట్ కమిషనర్ కరంచంద్ సీఐ రహీం మున్నీసా బేగం సిబ్బంది ఉన్నారు. గంజాయిని పట్టుకున్ననటువంటి భద్రాచలం పోలీసులను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యలు అభినందించారు.

ఎపి మద్యం కుంభకోసం కేసు

హైదరాబాద్‌లో సిట్ దాడులు.... నిందితుల ఇల్లు సోదా..నోటీసులు

హైదరాబాద్, మే 9: ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు పెంచింది. ఒకేసారి హైదరాబాద్‌లో మెరుపు దాడులు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, మాజీ పీఏ కృష్ణమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఇళ్లు, కార్యాలయాలపై సిట్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లో ఈ కేసు నిందితులైన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప నివాసాలు, కార్యాలయాల కు వెళ్లిన సిట్ అధికారులు అక్కడ నోటీసులు జారీ చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణ కోసం విజయవాడలోని సిట్ కార్యాలయానికి రావాలని తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ముడుపుల రూపంలో రూ.3,200 కోట్లు– చేతులు మారినట్లు– సిట్ ప్రాథమిక ఆధారాలు సేకరించింది. ఈ కేసులో ఇప్పటికే అరెరెస్టయిన కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డితో పాటు– మరికొందరి స్టేట్‌మెంట్ల ఆధారంగానూ సిట్ సమాచారం సేకరించింది. పాలసీ రూపకల్పన, ఏ స్థాయిలో ఏ అధికారిని నియమించాలనే విషయంలో ధనుంజయరెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ చెబుతోంది. మద్యం పాలసీ రూపకల్పన, సరఫరాదారుల నుంచి ముడుపుల వసూళ్లు, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో వీరి పాత్ర ఉందని భావిస్తోంది. పర్సంటేజ్‌ల గురించి చర్చించేందుకు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి మద్యం కంపెనీ యజమానులతో హైదరాబాద్, తాడేపల్లిలో పలుమార్లు సమావేశం అయ్యారని, వసూలు చేసిన సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. ఆ సొమ్ము అంతిమంగా ఎవరి ఖాతాకు చేరిందనే విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది. బాలాజీ గోవిందప్ప అందుబాటులో లేకపోవడంతో ఆయన సతీమణికి సిట్ అధికారులు నోటీ–సులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీ–సుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. అలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇంట్లో లేకపోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసి వారి ఇళ్లల్లో సిట్ ప్రత్యేక అధికారులు దాడులు ప్రారంభించారు. ఒకేసారి హైదరాబాద్‌లో ముగ్గురు కీలక నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు దాడులు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం వెలుగుచూసింది. కూటమి ప్రభుత్వం ఈ స్కాంలో ఉన్న వ్యక్తులపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ కేసును సిట్‌కు అప్పగించింది. సిట్ అధికారులు ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు– మరికొంతమందిని అధికారులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే సిట్ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు జరుపుతున్నారు. మే 11వ తేదీ తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. . లిక్కర్ స్కాంలో కృష్ణమోహన్ రెడ్డి కీలకంగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కృష్ణమోహన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. ముందస్తు బెయిల్ కోసం కృష్ణమోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది.

ట్రావెల్ ఏజెంట్స్ కీలక నిర్ణయం

తుర్కియే, జర్ బైజాన్‌లకు టూర్లు రద్దు

న్యూఢిల్లీ, మే 9: భారత్– పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశం దుందుడుకు చర్యలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. ఈ పరిణామాల నడుమ అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పాక్‌కు మద్దతుగా నిలుస్తున్న తుర్కియే, అజర్‌బైజాన్ వంటి దేశాలకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ దేశాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటన ప్రణాళికల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపాయి. తుర్కియే, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్థాన్‌లకు నూతన బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపేయాలని నిర్ణయించినట్లు– పర్యాటక సేవల బ్రాండ్ 'కాక్స్ అండ్ కింగ్స్' వెల్లడించింది. ఈ దేశాలకు అనవసరమైన ప్రయాణాలు మానుకోవాలని భారత ప్రయాణికులకు కాక్స్ అండ్ కింగ్స్ డైరెక్టర్ కరణ్ అగర్వాల్ సూచన చేశారు. పహల్గాం దాడి, తదనంతరం పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఈజ్‌మైట్రిప్ తెలిపింది. అత్యవసరమైతేనే తుర్కియే, అజర్‌బైజాన్‌లను సందర్శించాలని సూచించింది. ట్రిప్ ఎ÷–లానింగ్‌కు ముందు ట్రావెల్ అడ్వైజరీలను పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్‌మైట్రిప్ వ్యవస్థాపకుడు నిశాంత్ ట్వీట్ చేశారు. తుర్కియే, అజర్‌బైజాన్‌లకు అన్ని ప్రయాణ ప్యాకేజీలను నిలిపివేసినట్లు– ట్రావోమింట్ తెలిపింది. ఈ దేశాలకు ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లపై క్యాన్సలేషన్ ఫీజు వసూలు చేయబోమని వెల్లడించింది. అయితే.. అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ ÷–లఫ్లైట్ బుకింగ్‌లు అందుబాటు–లో ఉంటాయని చెప్పింది. మరోవైపు.. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో హోటల్ బుకింగ్‌లు రద్దవుతున్నట్లు– సంబంధిత ప్రతినిధులు తెలిపారు.

అల్లు అరవింద్ ఉదారత

రక్షణ దళాలకు విరాళం ఇస్తామని వెల్లడి

హైదరాబాద్, మే 9: భారత్– పాక్ మధ్య చోటు–చేసుకున్న తాజా పరిణామాలపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. భారత సైన్యానికి తమ మద్దతు ఉంటుందన్న ఆయన.. విరాళం కూడా ప్రకటించారు. తమ బ్యానర్‌లో తెరకెక్కి, శుక్రవారం విడుదలైన 'సింగిల్'సక్సెస్ మీట్‌లో మాట్లాడారు. ఆ సినిమా కలెక్షన్స్‌లో కొంత భాగాన్ని సైనికులకు అందజేస్తామన్నారు. మన సైనికులు దేశం కోసం పోరాడుతుంటే.. సినిమా విషయంలో మేం సెలబ్రేషన్స్ చేసుకోవడం సరికాదు అనిపించింది. సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం. ఈ ఉద్రిక్త పరిస్థితులకు ముందు మేం ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించాం. వాయిదా వేయడం మంచిదా, కాదా? అన్న దానిపై చర్చించాం. సినిమా కోసం వందల మంది పనిచేయడమే కాదు థియేటర్లపై వందల కుటు–ంబాలు ఆధారపడి ఉంటాయి. అందుకే ఎవరూ తప్పుగా అర్థంచేసుకోరనే ధైర్యంతో సినిమాని విడుదల చేశాం' అని అరవింద్ వివరణ ఇచ్చారు. శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ చిత్రమిది.

ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే చందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఖమ్మం, మే 9: ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ– చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబందు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ–ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ– సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబందు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ–ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ–లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు–న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు–కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ– చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

మొదటి పేజీ తరువాయి

అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల

నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు– తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల్ర సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు– ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు–బడి ఉండాలని సూచనలు చేసింది.

పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

- గురుద్వారాలపై దాడులకు చెక్
- అబద్దాల ప్రచారంతో ప్రపంచాన్ని నమ్మించే యత్నం
- విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

న్యూఢిల్లీ, మే 9: భారత్‌లోని ప్రార్థన స్థలాలనుపాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రధానంగా గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం చేసిందని అన్నారు. అయితే దీనిని భారత్ తిప్పికొట్టిందని అన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం

లక్ష్యంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచు కున్నారు. అదృష్ట వశాత్తూ ఆ పాఠ శాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పిం ది. దాయాది మరింత దిగజారిం దనడానికి ఈ చర్యలే నిదర్శనం అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు– విక్రమ్ మిస్రీ తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం

హైదరాబాద్, మే 9: భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు– పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్కానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

అవసరమైతే నేనూ సరిహద్దుకు వెళతా

యుద్ధంలో నా సేవలు అందిస్తా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్, మే 9: పాకిస్థాన్‌తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక– వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్‌లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

తిరుమలలో మరోమారు కలకలం

ఆలయం మీదుగా విమానాల రాకపై ఆందోళన

తిరుమల, మే 9: భారత్ పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే తిరుమలలో మరోసారి కలకలం రేగింది.. శుక్రవారం ఉదయం నుంచి శ్రీవారి ఆలయం మీదుగా ఐదు విమానాలు వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది.. ప్రతి నిత్యం తిరుమల కొండ పై ఆలయానికి సమీపంలో తరుచూ విమానాలు వెళ్తుండడం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .. ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం శ్రీవారి ఆలయంపై ఎటువంటి రాకపోకలు సాగకూడదు.. దీనిపై టీటీడీ ఆగమ పండితులు ప్రతీసారి చెబుతా వస్తున్నారు.. కానీ, తిరుమల కొండ గగనతలంలో తరుచూ విమానాలు వెళ్తున్నాయి.. తిరుమలను నో ఫ్లైజోన్ గా ప్రకటించాలన్న తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తిని విమానయాన శాఖ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.. గతంలోనూ శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు ఎగడరంపై భక్తులు ఆందోళన వ్యక్తంచూస్తూనే ఉన్నారు.. కానీ, తరచూ.. ఇది రిపీట్ అవుతూనే ఉంది.. మరోవైపు.. శ్రీవారి ఆలయంపై డ్రోన్లు ఎగరడం, వాటిని టీటీడీ విజిలెన్ స్వాధీనం చేసుకోవడం.. కొన్నిసార్లు కేసులు నమోదైన విషయం విదితమే.. అయితే, ఈ రోజు ఉదయం నుంచి ఏకంగా ఐదు విమానాలు శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాల మీదుగా వెళ్లడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు భక్తులు..

ఉగ్రవాదాన్ని సహించేది లేదు

భారత్, పాక్‌లు సంయమనంతో సాగాలి: చైనా

న్యూఢిల్లీ, మే 9: భారత్–పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణపై చైనా స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్–పాక్ మధ్య నెలకొన్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా చైనా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పొరుగు దేశాలైన భారత్–పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని కోరారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అంతర్జాతీయ సహకారం తీసుకోవాలన్నారు.

సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు

ఆర్టీ చీఫ్‌కు పూర్తి అధికారాలు

రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ

న్యూఢిల్లీ, మే 9 : పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థంగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు– తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఇప్పటి వరకు పలు సందర్భాల్లో –టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు– ఇతర ప్రయోజనాలు అందిస్తారు. టెరిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. వీరంతా రెగ్యులర్ ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. –టెరిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ట పురస్కారాలను అందుకొన్నారు.

యుద్ధానికి కాలుదువ్విన పాక్..

పీచమణచాల్సిందే!

పాకిస్తాన్ ఉగ్రవాదానికే జై కొట్టింది. పహల్గామ్ దాడికి ప్రతిగా భారత్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడికి దిగింది. వందమంది ఉగ్రవాదులను హతమార్చింది. కానీ దీనిని తట్టుకోలేకపోయిన పాక్...భారత్‌పై డ్రోన్ దాడులతో యుద్ధానికి కాలుదువ్వింది.మొత్తంగా ఇప్పుడు భారత్, పాక్‌ల మధ్య యుద్ధం అనివార్యం అయ్యింది. ఉగ్రవాదులను అంతమొందిస్తామని, వారికి అండగా ఉండబోమని ప్రపంచానికి చెప్పాల్సిన పాకిస్థాన్ భారత్‌తో యుద్ధానికి సిద్ధమయ్యింది. ఈయుద్ధం ఇక ఇదే చివరిది కావాలి. పాక్ ప్రపంచపటంలో ఉంటుందా లేదా తేల్చాలి. గతానుభవాల దృష్ట్యా భారత్ గట్టి గుణపాఠం చెప్పాలి. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తే తట్టుకోలేక పోయిన పాక్ భారత పౌరులు లక్ష్యంగా దాడులకు దిగింది. మన రక్షణ దళాలు అత్యంత సమర్థంగా వాటిని తిప్పికొట్టడమే గాకుండా కరాచీకి చెందిన నావల్ బేస్‌పై దాడులు చేసింది. అలాగే లాహోర్ ఎయిర్ బేస్‌ను ధ్వంసం చేసింది. మొత్తంగా ఇది పరిమిత యుద్ధంగా గాకుండా పూర్తిస్థాయి యుద్ధంగా మార్చేలా పాక్ తనకుతాను రంగంలోకి దిగింది. ఓ రకగా భారత్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. పాక్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను పూర్తిగా మట్టుబెట్టాలి. అప్పుడే దానికి బుద్ధి వస్తుంది. ఉగ్రవాద చర్యలకు భవిష్యత్‌లో పాక్ అండగా నివకుండా ప్రపంచం ముందు దోషిగా నిలబెట్టాలి. ఎంత వారించినా.. వద్దన్నా.. కయ్యానికి కాలు దువ్వినటువంటి పాకిస్తాన్ కు ఇప్పుడు చుక్కలు కనబడుతున్నాయి. యుద్ధమంటే ఆషామాషీ కాదని గతంలో అనుభవాలు ఉన్నా...మళ్లీ కాలు దువ్వింది. దీంతో భారత్ దాడులకు పాక్ కకావికలమవుతోంది. భారత్ ప్రతిదాడులతో పాకిస్తాన్ అల్లకల్లోలంగా మారింది. భారత్ దాడులతో పొరుగుదేశం పాకిస్తాన్ తీవ్రంగా నష్టపోయింది. ప్రధాని సహా కీలక నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పరిస్థితి నెలకొంది. బారత్ మెరుపుదాడులతో పాకిస్తాన్ ఆర్మీ క్యాంపుల్లో భయం నెలకొంది. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు మద్దతు కరవైంది. వద్దని ఎంత వారించినా పాకిస్తాన్ కయ్యానికి కాలు దువ్వింది. భారత్ సైన్యం దాడులతో పాకిస్తాన్ ఖంగుతింటోంది. ఈ క్రమంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలే ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి పాకిస్తాన్‌లో కనిపిస్తోంది. సరిహద్దుల వద్ద ఉల్లంఘనలకు పాల్పడుతూ గురువారం రాత్రి పాక్ జరిపిన దాడులకు భారత సైన్యం గట్టిగా బదులిచ్చింది. భారత్‌లోని 15 నగరాల్లో ఉన్న సైనిక స్థావరాలపై పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లతో పెద్దఎత్తున దాడి చేసింది. ఆ దాడుల్ని సమర్థంగా అడ్డుకున్నామని భారత రక్షణ శాఖ ప్రకటించింది. ప్రతిగా లాహోర్ సహా పాక్ చెందిన 9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలపై భారత్ సైన్యం భీకర దాడులు చేసింది. దాంతో మరింత రెచ్చిపోయిన పాక్ డ్రోన్లు, రాకెట్లతో సరిహద్దుల్లో దాడులకు పాల్పడింది. అయితే భారత్ సైన్యం వాటిని గాల్లోనే అడ్డుకుని ధ్వంసం చేసింది. అలాంటి అధునాతనమైన సిస్టమ్ భారత్‌కు అందుబాటులో ఉంది. కాగా పహల్గాం దుర్ఘటన అనంతరం భారత సరిహద్దులో సవాళ్లను ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు బలోచిస్థాన్‌లో మరో ఎదురుదెబ్బ తగిలింది. బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఏకంగా పాక్ సైన్యంపై విరుచుకుపడింది. బీఎల్ఏకు చెందిన 'డెత్ స్క్వాడ్' కలత్ జిల్లాలోని మంగోచెర్ నగరాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలను కూడా తన కంట్రోల్‌లో ఉంచుకుంది. బలోచ్ తిరుగుబాటుదార్లు ఆర్మీ క్యాంపుపై దాడి చేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పాక్ తన సైన్యాన్ని భారత్ సరిహద్దుకు తరలిస్తున్న తరుణంలో బలూచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్న పాకిస్థాన్ తమ దేశంలో టెర్రరిస్టులు లేరని ఇంతకాలంగా బుకాయిస్తోంది. ఈ నేపథ్యంలో యూకేలోని ఇండియా హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి ప్రపంచ దేశాల ముందు కీలక ఆధారాలు తీసుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని టెర్రరిస్టు క్యాంపుల మీద భారత్ జరిపిన దాడుల్లో జైషే ఉగ్రవాది అబ్దుల్ రౌఫ్ అజహర్ చనిపోయాడు. దీంతో అతడితో పాటు– ఇతర టెర్రరిస్టుల అంత్యక్రియలకు అక్కడి ఆర్మీ, సర్కారు అధికారులు హాజరై, నివాళులు అర్పిస్తున్న ఫొటోలను యూకే మీడియాకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ఇందులో టెర్రరిస్టుల శవపేటికపై పాక్ జెండాలు కప్పి ఉన్నాయి. దీని ద్వారా ఉగ్రదాడుల వెనుక ఎవరు ఉన్నారు, వాళ్లకు ఇన్నాళ్లూ అండగా ఉంటోంది ఎవరనేది ప్రపంచానికి స్పష్టం చేశారు. టెర్రరిస్టుల వెనుక పాకిస్థాన్ ఉందనే దానికి ఇంతకుమించి మరో ఆధారం మరోటి ఉండదు. దీంతో ప్రపంచం ముందు అడ్డంగా బుక్కయింది.. ఇప్పుడు పాక్ మొహం ఎక్కడ పెట్టుకుంటుందనే వ్యాఖ్యలు వినిపిస్తు న్నాయి. ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజలను సయితం విరాళా అడుక్కునే పరిస్థితికి పాకిస్తాన్ దిగజారింది. అప్పుల కోసం అంతర్జాతీయ సంస్థలను అర్థిస్తోంది. ఇటు ప్రపంచ బ్యాంకుకు ట్యాగ్ చేయాలంటూ పాక్ పౌరులకు ప్రభుత్వం విజ్ఞప్తులు చేసే పరిస్థితి నెలకొంది. అభివృద్ధి చెందడం పక్కన పెట్టి ఉగ్రమూకలను పెంచి పోషించిన పాకిస్థాన్ ఎంతసేపు భారత్ మీద విషం చిమ్ముదామనే ప్రయత్నిస్తూ వస్తోంది. గతంలో జరిగిన అనేక యుద్ధాల్లో దెబ్బతిన్నా బుద్ధి తెచ్చుకోలేదు. ఏళ్లుగా టెర్రరిజాన్ని పెంచి పోషిస్తూ భారత్ మీదకు వదులుతోంది. అదే ఉగ్రవాదులు ఇటీవల పహల్గాంలో టూరిస్టులను బలిగొన్నారు. దీంతో సహించలేకపోయిన భారత సర్కారు.. ఉగ్రవాదులతో పాటు పాక్‌పై అప్రకటిత యుద్ధం ప్రకటించింది. టెర్రరిస్టులతో పాటు వాళ్లకు అండగా ఉన్న దాయాదిపై ప్రతీకార చర్యలు తీసుకుంటోంది. దీనిని సమర్థించాల్సిన పాక్ తన ఉగ్రవాదాన్ని బయట పెట్టుకుని యుద్ధంలోకి దిగింది. ఈ దెబ్బతో ఇక పాక్‌కు బుద్ధి రావాలి. దానిని నడుం విరిగేలా చేయాలి. మరోమారు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా చేయాలి. ఈ యుద్ధంతో భారత్ ఇదే విషయం తేల్చితే మనకు భవిష్యత్‌లో మరిన్ని ఉగ్రదాడులకు జరక్కుండా చూసుకోవాలి.

భారత్, పాక్ యుద్ధవేళ

చొరబాట్లకు యత్నించిన ముష్కరులు

ఏడుగురిని కాల్చివేసిన భద్రతాబలగాలు

న్యూఢిల్లీ, మే 9 : భారత సైన్యం కొడుతున్న దెబ్బలకు పాకిస్తాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా భారత్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించిన 7 గురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది. శుక్రవారం పాక్ రేంజర్ల సాయంతో 7 గురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అప్రమత్తం అయిన బార్డర్ సెక్యూరిటీ–ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా – టెర్రరిస్టులు బలయ్యారు. దీంతో పాకిస్తాన్ తట్టుకోలేకపోయింది. భారత్‌ను దెబ్బ తీయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. న 15 చోట్ల సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. చైనా మిస్సైల్స్, డ్రోన్లతో రెచ్చిపోయింది. భారత సైన్యం వాటిని ధ్వంసం చేసి పడేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి లైన్ ఆఫ్ కంట్రోల్ పొడువునా పాకిస్తాన్ రేంజర్లు దాడులకు పాల్పడ్డారు. మిలటరీ స్టేషన్లను ఇతర నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్లను ప్రయోగించారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను సమర్థవంతంగా తిప్పికొట్టింది.

యుద్ధం వేళ.. పాక్ అసత్యప్రచారాలు

ఫ్యాక్ట్ చెక్‌తో తిప్పికొడుతున్న భారత్

న్యూఢిల్లీ, మే 9 : భారత్, పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్ మీడియా, సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలకు తెరలేపాయి. పెద్ద ఎత్తున అవాస్తవాలను ప్రచారం చేస్తున్నాయి. సోషల్ మీడియాలో పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖులు సైతం తప్పుడు వీడియోలను, ఫొటోలను పోస్టు చేస్తున్నారు. భారత ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు ప్రచారాలపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఉక్కుపాదం మోపుతోంది. నిజనిజాలను బయటపెడుతోంది. మహ్మద్ అలీ రెజా రజు అనే వ్యక్తి తన ట్విటర్ ఖాతాలో ఓ వీడియోను షేర్ చేశాడు. ' బ్రేకింగ్ .. ఇండియాలోని జమ్మూ ఎయిర్ బేస్‌లో చాలా చోట్ల ప్రభావం పడ్డట్టు తేలింది' అని రాసుకొచ్చాడు. దానిపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ చేసింది. ఆ వీడియో 2021, కాబూల్ ఎయిర్‌పోర్టుకు సంబంధించినదని తెలిపింది.

యుద్ధభూమిలో కన్నుమూసిన తెలుగువీరుడు

న్యూఢిల్లీ/అమరావతి, మే 9: భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏకైక సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో..' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

యుద్ధ వార్తల కవరేజ్‌లో జాగ్రత్తలు

సంయమనంతో నడుచుకోవాలి

జర్నలిస్టులకు రక్షణశాఖ రక్షణశాఖ హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 9: దేశ భద్రతకు సంబంధించిన యుద్ధవార్త సేకరణలో జాగ్రత్తగా ఉండాలని జర్నలిస్టులకు రక్షణశాఖ హెచ్చరించింది. అడుగడుగునా ప్రమాదం పొంచివున్న సమయంలో జాగరూకత తో విధులునిర్వహించాలని సూచించింది. ఆపరేషన్ వార్తలు, దళాల కదలికల కవరేజీల విషయంలో మీడియా కొంత సంయమనం పాటించాలని రక్షణశాఖ ఓ ప్రకటనలో సూచించింది. 'భద్రతా దళాల ఆపరేషన్ల ఫలితాలను ప్రభావితం చేసే సమాచారాన్ని వెల్లడిస్తే.. వారి ప్రాణాలకు ముప్పు కూడా రావచ్చు. గతంలో కూడా కార్గిల్ యుద్ధం, 26/11 దాడులు, కాందహార్ హైజాక్ ఘటనలు అత్యుత్సాహపు రిపోర్టింగ్‌కు నిదర్శనగా నిలిచాయి. కేబుల్ టెలివిజన్ చట్టం ప్రకారం.. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల సమయంలో కేవలం అర్హత ఉన్న అధికారి సమయానుసారం బ్రీఫింగ్స్ ఇచ్చేందుకు అర్హులు. ఈ క్రమంలో అందరూ అప్రమత్తంగా వ్యవహరించి.. సున్నితంగా, బాధ్యతాయుతంగా కవర్ చేయాలని పేర్కొంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ఆపరేషన్ సిందూర్ వేళ తప్పుడు వార్తలు ప్రచారంలోకి రాకుండా చర్యలు తీసుకొంటోంది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్‌లు నిర్వహిస్తోంది. ఇంతకుముందు గుజరాత్‌లోని పోర్టు సహా, జలంధర్‌లో డ్రోన్, క్షిపణి దాడుల దృశ్యాలంటూ సోషల్ మీడియాలో పాక్ అనుకూల వ్యక్తులు వీడియోలు షేర్ చేసిన సంగతి తెలిసిందే. వీటిని భారత్ తిప్పికొట్టింది. పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి.. అవన్నీ అవాస్తవేమనని తేల్చింది.

పాక్, భారత్ మధ్య సింధూ జలాల ఒప్పందం

మాది సహాయక పాత్ర మాత్రమే.. ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు బంగా

న్యూఢిల్లీ, మే 9: భారత్–పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. దాయాదిని అన్ని వైపుల నుంచి దిగ్బంధిస్తోన్న కేంద్ర ప్రభుత్వం.. సింధుజలాల ఒప్పందం అమలును నిలిపివేసింది.. దీనిపై తాజాగా ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగా స్పందించారు. ఈ ఒప్పందం విషయంలో ప్రపంచబ్యాంక్ జోక్యం చేసుకొని సమస్యను ఎలా పరిష్కరిస్తుందనే దానిపై ఊహాగానాలు అర్థం లేనివని అన్నారు. ఈ బ్యాంక్ పాత్ర ఒక సహాయకుడిగా మాత్రమే ఉంటుందని బంగా స్పష్టం చేశారు. ప్రస్తుతం బంగా భారత్‌లో పర్యటిస్తున్నారు. ఆయన ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కలిశారు. అలాగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతల సమయంలో ఆయన మనదేశంలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు– వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులుగా ఉంది. సింధు నదితోపాటు– దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పంద నియమ నిబంధనలపై పునఃసమీక్ష జరపాల్సి ఉందని భారత్ కొంతకాలంగా డిమాండ్ చేస్తోంది. 1960లో ఒప్పందం కుదిరిన నాటికి, ఇప్పటికీ రెండు దేశాల జనాభాలో, తాగు, సాగు నీటి అవసరాలలో చాలా మార్పులు వచ్చాయనీ, పర్యావరణ, భౌగోళిక, రాజకీయపరంగా కూడా మార్పులు చోటు–చేసుకున్నాయని గుర్తుచేసింది. వాటిని పరిగణనలోకి తీసుకొని ఒప్పందాన్ని సమీక్షించాల్సి ఉందని భారత్ స్పష్టంచేసింది. అయితే, దీనిపై పాక్ మాత్రం వ్యతిరేకత వ్యక్తంచేస్తూ వస్తోంది. ఈ పరిణామాల వేళ తాజాగా పహల్గాం దాడితో ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది.

ఐపీఎల్ నిరవధిక వాయిదా!

ఉద్రిక్త పరిస్థితుల్లో బీసీసీఐ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 18వ సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది. భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల్లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ తెలిపింది. ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారుతుంది. ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీపడకూడదన్న ఉద్దేశ్యంతోనే వాయిదా వేసినట్లు బీసీసీఐ అధికారులు తెలిపారు. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్-2025ను నిరవధికంగా వాయిదా వేసింది. ఓ వైపు దేశం యుద్ధం చేస్తుంటే..ఇలాంటి సమయంలో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం సరైంది కాదని వెల్లడించింది. ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, మ్యాచ్ భద్రతా కారణాలవల్ల మధ్యలోనే రద్దు చేసిన విషయం తెలిసిందే. నేడు లఖ్ నవూ, ఆర్సీబీ మధ్య లఖ్ నవూలోని ఏకనా స్టేడియంలో మ్యాచ్ జరగాల్సింది. టోర్నీని వాయిదా వేసినప్పటికీ ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారనేది మాత్రం బీసీసీఐ ఇంకా వెల్లడించలేదు. కాగా భారత్ పాక్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో అందరూ ఊహించినట్లుగానే ఐపీఎల్ నిరవధికంగా వాయిదా పడింది. ధర్మశాలలో ఉన్న పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లను సిబ్బందిని అక్కడి నుంచి ఢిల్లీకి తరలించేందుకు మొదట ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది బీసీసీఐ. వందేభారత్ లో తరలించేందుకు రెడీ అయ్యింది. అయితే తాజా కథనాల ప్రకారం..ఆ రైలు వెళ్లేందుకు రైల్వేశాఖ అనుమతి లేకపోవడంతో పఠాన్ కోట్ మీదుగా వెళ్లాల్సిన నేపథ్యంలో రిస్క్ తీసుకోదలుచుకోలేదని రైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో మరో విధంగా ఆటగాళ్లను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది బీసీసీఐ. బస్సుల్లోనే ఢిల్లీకి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.

భారత సైన్యం నుంచి ధోనీకి పిలుపు!

రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ

పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి సాయం అందించాలంటూ ప్రాదేశిక సైన్యానికి పిలుపు అందింది. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ చేసింది. ప్రాదేశిక సైన్యం సేవలను ఉపయోగించుకునేందుకు భారత సైనిక అధ్యక్షుడికి పూర్తి అధికారం ఉందని చెప్పింది. సైన్యానికి అనుబంధంగా ఉంటూ ప్రాదేశిక సైన్యం చేయూత అందించనుంది.గతంలో కూడా సైన్యానికి ప్రాదేశిక సైనిక వర్గం సేవలు అందించింది. ఇప్పుడు కూడా సేవలు అందించబోతుంది. ఆపరేషన్ పరాక్రమ్, కార్గిల్ యుద్ధ సమయంలోనూ ప్రాదేశిక సైన్యం.. భారత సైనిక దళానికి సేవలు అందించింది. ఈ ప్రాదేశిక సైన్యంలో చాలా మంది ప్రముఖులు ఉన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో టీమిండియా మాజీ కెప్టెన్‌లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్ ఉండగా.. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్ కూడా ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హోదాలో కొనసాగుతున్నారు. ప్రాదేశిక సైన్యం అనేది స్వచ్ఛంద పౌరులతో కూడిన సైనిక సంస్థ, వీరు దేశానికి అవసరమైనప్పుడు సేవ చేయడానికి శిక్షణ పొందుతారు.మహేంద్ర సింగ్ ధోనీకి 2011లో భారత ప్రాదేశిక సైన్యం గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది. ఇది క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా దక్కింది. ధోనీ పారాట్రూపర్ శిక్షణ కూడా తీసుకున్నాడు. ఆ ట్రైనింగ్‌లో అర్హత కూడా సాధించాడు. 2019 వన్డే ప్రపంచకప్ పరాజయం అనంతరం.. ధోనీ తన బెటాలియన్‌తో కలిసి కాశ్మీర్ లోయలో దాదాపు 15 రోజుల పాటు పెట్రోలింగ్, గార్డ్, పోస్ట్ డ్యూటీ వంటి విధుల్లో పాల్గొన్నాడు. ఇది అతని అభ్యర్థన మేరకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ అనుమతి ఇచ్చింది.ప్రాదేశిక సైన్యంలో ధోనీ గౌరవ హోదాలో ఉన్నందున, అవసరమైతే అతన్ని కూడా విధులకు పిలిచే అవకాశం ఉంది. కానీ ప్రత్యేకంగా ధోనీకి భారత సైన్యం నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. ధోనీ తరహాలోనే క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా కపిల్ దేవ్‌కు కూడా భారత ప్రాదేశిక సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా దక్కింది. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్.. ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హోదా కలిగి ఉన్నారు. ఆయన గౌరవ హోదాలో కాకుండా.. సాధారణ అధికారిగా ఇందులో చేరారు. ఇందుకు కావాల్సిన శిక్షణను ఆయన పూర్తి చేశారు. ఈ కఠిన సమయంలో భారత్ ఆర్మీకి ఈ ముగ్గురు ప్రముఖులు అండగా నిలవవచ్చు.

ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేయకండి!

భారత్-పాక్ దాడులపై రోహిత్

ఢిల్లీ: భారత్ పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్ని విషయం తెలిసిందే. ఒక రకంగా రెండు దేశాల మధ్య అనధికారిక యుద్ధం మొదలైందని నిపుణులు అంటున్నారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేపట్టింది. దీనికి ప్రతీకారంగా పాకిస్థాన్ జమ్మూ కశ్మీర్‌తో పాటు పలు ప్రాంతాలపై దాడికి యత్నించింది. కానీ, వాటిని భారత్ తప్పికొట్టింది. ఆ తర్వాత భారత్ పాక్‌పై దాడి చేసినట్లు ఇప్పటి వరకు సమాచారం అందుతోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియాలో పలు వీడియోలు వైరల్ అవుతున్నాయి. వాటిలో 90 శాతం ఫేక్ వీడియోలు, ఏఐ జనరేటెడ్ వీడియోలు అంటూ కొంతమంది ఫ్యాక్ట్ చేసి నిరూపిస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో టీమిండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఫేక్ వీడియోలతో పాటు, పాకిస్థాన్ దాడులను తిప్పికొడుతూ, పాక్‌పై దాడి చేస్తున్న సాయుధ దళాల గురించి కూడా రోహిత్ ఎక్స్ వేదికగా స్పందించాడు. "గడిచే ప్రతి క్షణం, తీసుకునే ప్రతి నిర్ణయంతో నేను మన భారత సైన్యం, భారత వైమానిక దళం, భారత నావికాదళం పట్ల చాలా గర్వంగా ఉన్నాను. మన యోధులు మన దేశ గౌరవానికి అండగా నిలుస్తున్నారు. ప్రతి భారతీయుడు బాధ్యతాయుతంగా ఉండటం, నకిలీ వార్తలను వ్యాప్తి చేయకుండా లేదా నమ్మకుండా ఉండటం ముఖ్యం. అందరూ సురక్షితంగా ఉండండి!" అంటూ ట్వీట్ చేశాడు.

రోహిత్ రిటైర్మెంట్‌పై మౌనం వీడిన బీసీసీఐ!

టెస్ట్ క్రికెట్ నుండి రోహిత్ శర్మ ఆకస్మిక పదవీ విరమణపై బీసీసీఐ స్పష్టత ఇచ్చింది. జూన్ 20న ఇంగ్లాండ్‌లో ప్రారంభమయ్యే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు రోహిత్ తన రిటైర్మెంట్ ప్రకటించగా, ఇది పూర్తిగా అతని వ్యక్తిగత నిర్ణయమేనని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు. బోర్డు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటగాళ్లు తమ భవిష్యత్‌ను నిర్ణయించుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. రోహిత్ టెస్ట్ కెరీర్‌గురించి మాట్లాడుతూనే శుక్లా, అతని సహకారం అపారమైనదని కొనియాడారు. వన్డేలు ఇంకా కొనసాగించనున్న రోహిత్, భారత క్రికెట్‌కు తన అనుభవాన్ని అందించగలడని ఆశాభావం వ్యక్తం చేశారు.రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌లో మిశ్రమ ఫలితాలు సాధించాడు. 67 టెస్టుల్లో అతను కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడినా, అవి స్థిరంగా కొనసాగలేకపోయాయి. ముంబై దేశీ క్రికెట్‌లో అద్భుత శతకాలు సాధించిన రోహిత్, అంతర్జాతీయంగా 2007లో అరంగేట్రం చేసినా టెస్ట్ కెప్టెన్‌గా 2013లో మాత్రమే అవకాశం లభించింది. ఆ తర్వాత కూడా టెస్ట్ ఫార్మాట్‌లో తన స్థానం నెమ్మదిగా స్థిరపరిచాడు. దేశీయ మైదానాల్లో రోహిత్ అసాధారణ ఆటతీరు కనబర్చినా, విదేశాల్లో అస్థిరత అతని కెరీర్‌ను వెంటాడింది. విశ్వవ్యాప్తంగా ఉన్న అభిమానులను తన అస్థిర ఆటతీరుతో నిరాశపరిచిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. కానీ, అతని సాంకేతిక నైపుణ్యం, శాంతమైన మనస్తత్వం, 'హిట్‌మ్యాన్'గా గెలుచుకున్న గౌరవం అతనిని చరిత్రలో ఒక ప్రత్యేక స్థానంలో నిలబెడతాయి.రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, భారత టెస్ట్ కెప్టెన్సీ బాధ్యత ఎవరు తీసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికరమైన అంశంగా మారింది. జస్ప్రీత్ బుమ్రా, కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ వంటి ఆటగాళ్లు కెప్టెన్సీ రేసులో ఉన్నారని తెలుస్తున్నా, ఇది పూర్తిగా సెలక్షన్ కమిటీ పరిధిలోనిదేనని శుక్లా స్పష్టం చేశారు. ఊహాగానాలకు ఆస్కారం లేదని ఆయన సూచించారు. రోహిత్ శర్మ తన టెస్ట్ కెరీర్‌తో భారత క్రికెట్‌కు అందించిన సేవలు, అతని ఆటలోని మేధస్సు, నాయకత్వ నైపుణ్యం సుదీర్ఘకాలం పాటు అభిమానుల మదిలో నిలిచిపోతాయి. అతను చూసిన ఎత్తులు, తట్టుకున్న దిగువలు, ఇవన్నీ కలిపి ఒక ఆత్మవిశ్వాసమైన ఆటగాడి పూర్తి చిత్రం తయారవుతుంది.

క్రికెట్ స్టేడియంపై భారత్ డ్రోన్ దాడి

దెబ్బకు పాక్ లీగ్ మ్యాచ్‌లు తరలింపు

భారత్, పాకిస్థాన్ మధ్య ఏర్పడిన యుద్ధంతో క్రికెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. భారత్‌లో జరుగుతున్న ఐపీఎల్‌తోపాటు పాకిస్థాన్‌లో జరుగుతున్న పీఎస్ఎల్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. భారత్ చేస్తున్న దాడులతో పాకిస్థాన్ గజగజ వణుకుతుండగా.. క్రికెటర్లకు కూడా అదే పరిస్థితి ఎదురైంది. భారత్ చేస్తున్న దాడుల్లో పాక్‌లోని ప్రముఖ స్టేడియంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఆ స్టేడియంపై భారతదేశం ప్రయోగించిన డ్రోన్ పడడంతో క్రికెటర్లు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకున్నారు. భారత్ దెబ్బకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెంటనే మ్యాచ్‌లన్నింటిని ఇతర నగరానికి తరలించింది. ఆ వార్త వివరాలు ఇలా ఉన్నాయి.పాకిస్థాన్‌లో ఉన్న స్టేడియాల్లో రావల్పిండి ప్రధానమైనది. అక్కడ పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ లీగ్ మ్యాచ్‌ల్లో భాగంగా రావల్పిండి స్టేడియంలో కూడా మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇదే స్టేడియంలో గురువారం పెషవర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ భారత్‌తో నెలకొన్న యుద్ధ వాతావరణంతో ఈ స్టేడియంలో మ్యాచ్‌పై సందిగ్ధం ఏర్పడింది. ఇదే క్రమంలో ఆ స్టేడియంపై భారతదేశం డ్రోన్‌ను ప్రయోగించింది. దీంతో జరగాల్సిన ఆ మ్యాచ్ అర్ధంతరంగా ఆగిపోయింది. భారత్ చేసిన దాడిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దిగ్భ్రాంతికి గురయ్యింది. క్రీడాకారుల క్షేమం దృష్ట్యా పీఎస్ఎల్ మ్యాచ్‌లన్నింటిని రావల్పిండి నుంచి కరాచీకి తరలించారు. జరగాల్సిన 10 మ్యాచ్‌లు అక్కడకు తరలించారని తెలుస్తోంది. భారతదేశంలో కూడా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉంది. సరిహద్దు ప్రాంతాల్లో భీకర వాతావరణం ఉన్న నేపథ్యంలో ఐపీఎల్ మ్యాచ్‌లపై సందిగ్ధం నెలకొంది. మే 11వ తేదీన ఐపీఎల్‌లో భాగంగా జరగాల్సిన ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ ధర్మశాలలో కాకుండా అహ్మదాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ధర్మశాలలో తీవ్ర ఆంక్షలు అమల్లో ఉన్నాయి. గగనతలం మూసివేయడంతో అక్కడకు క్రికెటర్లు వెళ్లలేని పరిస్థితి. అంతేకాకుండా పాక్ నుంచి దాడులు జరిగే అవకాశం ఉండడంతో ఆ మ్యాచ్‌ను అహ్మద్‌బాద్‌కు పంపించారు. అయితే ఇప్పటికే ధర్మశాలలో క్రికెటర్లు ఉండడంతో గురువారం పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది.

అరుణ్ జైట్లీ స్టేడియానికి బాంబు బెదిరింపులు

ఢిల్లీ: భారత్, పాక్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్కు శుక్రవారం ఉదయం అరుణ్ జైట్లీ స్టేడియాన్ని బాంబులు పెట్టి పేల్చివేస్తామని బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. దేశ రాజధానిలోని ఈ స్టేడియం ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి ఇది హోంగ్రౌండ్. ఐపీఎల్ టోర్నమెంట్‌ను ఒక వారం పాటు నిలిపివేయడానికి ముందు ఉన్న షెడ్యూల్ ప్రకారం.. మే 11న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనున్న ఐపీఎల్ 2025 మ్యాచ్ కు ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది.డీడీసీఏ ఉన్నతాధికారి ఒకరు దీనిని ధ్రువీకరించారు. దీని గురించి ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించామని ఆయన చెప్పారు. ఉదయం బెదిరింపు మెయిల్ రావడంతో ఢిల్లీ పోలీసులను సంప్రదించామని.. వారు స్టేడియాన్ని తనిఖీ చేశారని కూడా వెల్లడించారు. భారత్ అంతటా పాకిస్థాన్ కు విధేయులైన స్లీపర్ సెల్స్ ఉన్నాయని.. ఆపరేషన్ సిందూర్ కోసం వాటి యాక్టివేట్ చేస్తామని బెదిరింపు ఈ-మెయిల్‌లో ఉంది.ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ తీసుకున్న సైనిక చర్య తర్వాత జాతీయ భద్రతా సమస్యలను పేర్కొంటూ బీసీసీఐ శుక్రవారం అధికారికంగా ఐపీఎల్‌ను వారం పాటు నిలిపివేసింది. ధర్మశాలలో జరిగిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్‌కు వైమానిక దాడి అంతరాయం కలిగించిన ఒక రోజు తర్వాత ఈ నిర్ణయం వచ్చింది. ఐపీఎల్ ఇప్పుడు ఒక వారం పాటు వాయిదా పడింది. పరిస్థితిని బట్టి ఐపీఎల్ కొత్త షెడ్యూల్ ప్రకటించబడుతుంది. సరిహద్దులో ఉద్రిక్తత ఒక వారం కంటే ఎక్కువ కాలం కొనసాగితే.. జూన్ మొదటి వారంలో టీమిండియా ఇంగ్లాండ్ లో పర్యటించాల్సి ఉన్నందున బీసీసీఐ దానిని చాలా కాలం పాటు వాయిదా వేయాల్సి ఉంటుంది. ఆ పరిస్థితి ఏర్పడితే బోర్డు దృష్టి ఆగస్టు-సెప్టెంబర్ విండోపై ఉంటుంది.

శాంతిని కోరుకోవడమంటే హానిని అంగీకరించినట్లా

పాక్‌తో ఉద్రిక్తతల వేళ నటి రష్మిక పోస్ట్

హైదరాబాద్, మే 9: శాంతిని కోరుకోవడమంటే.. హానిని అంగీకరించడం కాదని రష్మిక అన్నారు. భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఆమె పోస్ట్ వైరల్‌గా మారింది. అన్యాయానికి బదులు తీర్చుకునే దేశాన్ని ప్రశ్నించవద్దంటూ తన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ఉగ్రవాదం నుంచి మనల్ని రక్షించుకునేందుకు చేసే పోరాటం యుద్ధం కాదు. ఈ పోరాటానికి మద్దతిచ్చే వారిని యుద్ధాన్ని కాంక్షించే వారిగా పేర్కొనొద్దు. దేశ భద్రత, న్యాయం కోసం అరాటపడే పౌరులు వారు. దూకుడు ధోరణి, అత్యవసర ఆత్మరక్షణకు మధ్య చాలా నైతిక భేదం ఉంటుంది. కుట్రపూరితంగా జరిగిన ఉగ్రవాద చర్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయినప్పుడు.. దానికి ప్రతీకారం తీర్చుకోవడం అనేది బాధ్యతే అవుతుంది తప్ప.. అవకాశం కాదు. శాంతిని కోరుకోవడమంటే అర్థం.. జరిగిన హానిని మౌనంగా అంగీకరించడం కాదు. మనకు జరిగిన అన్యాయానికి బదులు తీర్చుకుంటు-న్న దేశాన్ని ప్రశ్నించొద్దు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ప్రశ్నించండని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక.. ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగినప్పుడు కూడా స్పందించారు. ఆ వార్త విని తన హృదయం ముక్కలైందని తెలిపారు. బాధిత కుటు-ంబాలు ధైర్యంగా ఉండాలన్నారు. ఇక మరోవైపు పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంటోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రస్థావరాలపై విరుచుకుపడింది.

లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల

కిసిక్ అంటూ టీటౌన్‌లో కాదు బాలీవుడ్‌లోనూ క్రేజ్ తెచ్చుకుంది డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల. ఒక్క పాటతో నార్త్ ఆడియన్స్‌ను ఫిదా చేసింది. అంతకు ముందు సుమారు డజన్ సినిమాలు చేసినా రాని ఐడెంటిటీ- పుష్ప2 స్పెషల్ సాంగ్‌తో తెచ్చుకుంది. ఈ మధ్య కాలంలో సౌత్‌లో కాస్త క్లిక్ అయితే చాలు ఇక్కడి ముద్దుగుమ్మ లకు నార్త్ వెంటనే రెడ్ కార్పెట్ వేస్తోంది. అలా శ్రీలీలకు ఛాన్స్ ఇచ్చింది. బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన నటిస్తోంది. దీనికి ఆషికి 3 అనే - టైటిల్ పరిశీలనలో ఉంది. అనురాగ్ బసు దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాని దీపావళికి రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా రిజల్ట్ తేలకుండానే మరో ఛాన్స్ కొట్టేసిందట శ్రీలీల. యంగ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన జోడీ కడుతోంది. దర్శకుడు రాజ్ సాండియాలా నెక్ట్స్ ఫిల్మ్‌లో కమిటైనట్లు- తెలుస్తోంది. ఆనంద్ ఎల్ రాయ్ సినిమాను నిర్మిస్తున్నట్లు- టాక్. త్వరలోనే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతుందని సమాచారం. బాలీవుడ్‌లో ఈ క్రేజీ ఆఫర్లు చూస్తుంటే మేడమ్ ఫేట్ ను వాళ్ళు ఏ మాత్రం పట్టించుకోనట్లే కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలు చేస్తే నాలుగు మాత్రమే సూపర్ హిట్స్. అందులో ఒకటి స్పెషల్ సాంగ్. మిగిలినవన్నీ ప్లాప్స్. అయినప్పటికీ ఇప్పటికీ ఆఫర్లు కొల్లగొడుతూనే ఉంది. మాస్ జాతర, లెనిన్ లైన్ లో ఉన్నాయి. చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేయబోతున్నట్లు- టాక్. ఇవేకాదు తమిళంలో పరాశక్తితో ఎంట్రీ ఇవ్వబోతుంది. శ్రీ లీల కెరీర్ లో భయకరమైన ప్లాప్స్ ఉన్నా బాలీవుడ్ పిలిచి మరి ఆఫర్స్ ఇస్తోంది.

నేను హీరోయిన్ అని మావారికి తెలీదు

కొంతమంది హీరోయిన్లు తక్కువ సినిమాలే చేసిన కూడా ప్రేక్షకుల్లో బాగా గుర్తుండి పోతారు. అందులో మలయాళం కుట్టి అమలాపాల్ ఒకరు. తెలుగులో అల్లు అర్జున్ తో 'ఇద్దరమ్మాయిలతో', రామ్‌చరణ్ 'నాయక్' , నాగ చైతన్యతో 'బెజవాడ', నాని 'జెండాపై కపిరాజు' వంటి మంచి సినిమాలతో పేరు తెచ్చుకున్న ఈ అమ్మడు, ఎందుకనో ఆ తర్వాత సరైన అవకాశాలు లేక తెలుగుకు దూరమైంది. అప్పటివరకు డీసెంట్ చిత్రాలే చేసుకుంటూ వచ్చిన అమ్మడు ఆ తర్వాత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి, బోల్డ్ సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ క్రమంలో 'ఆమె' అనే సినిమాలో నగ్నంగా కూడా నటించి అందరికీ షాక్ ఇచ్చింది. అదే వరుసలో వెబ్ సీరిస్‌లు చేస్తూ లిప్‌లాక్‌లతోనూ రెచ్చి పోయింది. ఇక కెరీర్ విషయం పక్కన పెడితే.. 2014లో తమిళ దర్శకుడు ఎల్. విజయ్‌ను ప్రేమించి వివాహం చేసుకున్న అమల పాల్ 2017లో విడాకులు తీసుకుని సింగిల్‌గానే ఉంది. తర్వాత చాలా కాలం ఒంటరిగా ఉన్న అమాలాపాల్ తన పుట్టినరోజు వేడుకలో, ఓ స్నేహితుడు ప్రపోజ్ చేయగా ఆమె ఓకే చెబుతూ.. అతనిని ముద్దులతో ముంచేసింది. అది జరిగిన వారం రోజులలోపే వివాహం కూడా చేసుకుని ఒక్కటయ్యారు. వెంటనే గుడ్ న్యూస్ కూడా చెప్పిన ఈ అమ్మడు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే తాజాగా ఒక అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న అమలాపాల్ తన భర్త కు సంబంధించిన విషయాలు మీడియాతో పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. ' మేము ఇద్దరం గోవాలో కలిశాం. జగత్ గుజరాతీ అయినప్పటికీ అక్కడే ఉంటున్నారు. నేను కేవలం కేరళకు చెందిన అమ్మాయినని మాత్రమే అని అతనికి చెప్పాను. అతను ఎక్కువగా దక్షిణాది సినిమాలు చూడడు. నేను నటినని కూడా అతనికి చెప్పలేదు. కేవలం నా వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను మాత్రమే అతనికి చూపించాను. నేను ప్రిగ్నెంట్ గా ఉన్న సమయంలో తనకు నేను హీరోయిన్ అని తెలిసింది. దీంతో నేను గర్భంతో ఇంట్లో ఉన్నప్పుడు, అతను ఒక్కొక్కటిగా నా సినిమాలు చూడటం ప్రారంభించాడు. అతనికి అవార్డుల కార్యక్రమాలు చూడటమంటే చాలా ఇష్టం. నేను అవార్డులు తీసుకోవడం, రెడ్ కార్పెట్‌పై నడవడం, స్టేజ్‌పై మాట్లాడటం చూసి చాలా ఆశ్చర్యపోయాడు' అంటూ చెప్పుకొచ్చింది అమలాపాల్.

సరదా.. సరదాగా సింగిల్

ట్రియాంగిల్ లవ్ యూవీ..

శ్రీవిష్ణు.. వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. గతేడాది ఓం భీమ్ బుష్, శ్వాగ్ చిత్రాలతో రెండు సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకున్న శ్రీవిష్ణు.. ఇప్పుడు సింగిల్' అంటూ ప్రేక్షకుల ముందకు వచ్చాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. . ఇప్పటికే విడుదలైన టీజర్ -ట్రైలర్ పాటలు సినిమాపై హ్యుజ్ బజ్ క్రియేట్ చేశాయి.దానికి తోడు ప్రమోషన్స్ కూడా గట్టిగా చేయడంతో 'సింగిల్'పై హైప్ క్రియేట్ అయింది. భారీ అంచనాల మధ్య శుక్రవారం ప్రేక్షకుల ముందకు వచ్చింది. ఇదొక ట్రయాంగిల్ లవ్‌స్టోరీ. విజయ్ ఓ బ్యాంక్‌లో పని చేస్తుంటాడు. 30 ఏళ్లు దాటినా సింగిల్‌గానే ఉంటాడు. తన జీవితంలోకి కూడా ఒక అమ్మాయి రావాలని ప్రతి రోజు ఆ దేవుడిని కోరుకుంటాడు. ఓ సారి మెట్రో ట్రైన్‌లో పూర్వ(కేతికా శర్మ)ను చూసి ప్రేమలో పడిపోతాడు. ఆమెను ఇంప్రెస్ చేయడానికి స్నేహితుడు అరవింద్(వెన్నెల కిశోర్)తో కలిసి రకరకాల ప్లాన్ వేస్తాడు. ఇదే సమయంలో విజయ్ లైఫ్‌లోకి హరిణి(ఇవానా) వస్తుంది. పూర్వని ప్రేమలో పడేయడానికి విజయ్ ఏంఏం పనులో చేస్తాడో.. హరిణి కూడా కూడా అలానే చేస్తుంది. అసలు హరిణి ఎవరు? విజయ్ ఛీ కొట్టినా అతని వెనకాలే ఎందుకు తిరిగింది? చివరకు విజయ్ ప్రేమను పూర్వ అంగీకరించిందా? లేదా హరిణి ప్రేమలో విజయ్ పడిపోయాడా? లేదంటే మళ్లీ విజయ్ సింగిల్‌గానే మిలిగిపోయాడా? అన్నదే కథ. హీరో ఒక హీరోయిన్‌ని ప్రేమించడం, మరో హీరోయిన్ అతన్ని ప్రేమించడం.. చివరకు ఈ విషయం ముగ్గురికి తెలిసి.. ఒకరు త్యాగం చేసి మరొకరు హీరోని పెళ్లి చేసుకోవడం.. ట్రయాంగిల్ లవ్‌స్టోరీలు అన్ని ఇలానే ఉంటాయి. దర్శకుడు కార్తీక్ రాజు రాసుకున్న స్టోరీ కూడా ఇలానే ఉంటుంది కానీ క్లైమాక్స్‌లో ఆయన ఇచ్చిన ట్విస్ట్ కొత్తగా ఉంటుంది. ముగింపు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు. కథ పరంగా చూస్తే ఇదొక్కటే కొత్త పాయింట్. మిగతాదంతా రొటీన్, రెగ్యులర్ స్టోరీ. కానీ దర్శకుడు దానికి ఇచ్చిన ట్రీ-ట్‌మెంట్ , రాసుకున్న స్క్రీన్‌ప్లే సినిమాను కాపాడాయి. తెలిసిన కథే అయినా తెరపై శ్రీవిష్ణు వేసే పంచ్ డైలాగులకు, వెన్నెల కిశోర్ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫుల్ ఎంటర్టైన్‌మెంట్‌ని అందిస్తాయి. ఎలాంటి సాగదీతలు లేకుండా సినిమా ప్రారంభంలోనే -ట్రయాంగిల్ ప్రేమకథను మొదలు పెట్టాడు దర్శకుడు. పూర్వని పడేసేందుకు విజయ్ చేసే పనులన్నీ రొటీన్‌గానే ఉన్నా.. శ్రీవిష్ణు బాడీ లాంగ్వేజ్, వన్‌లైన్ పంచ్‌లు బాగా పెలడంతో బోర్ కొట్టదు. సెకండాఫ్‌లో కొన్ని సీన్లు సాగదీతగా అనిపిస్తాయి. అయితే మూర్తి(రాజేంద్ర ప్రసాద్) పాత్ర ఎంట్రీ తర్వాత కథనం కొంతమేర ఎమోషనల్‌గా సాగుతుంది. ఇక చివరి 20 నిమిషాలు డిఫరెంట్‌గా ప్లాన్ చేశాడు దర్శకుడు. ఓ యంగ్ హీరో తో పాటు ఇద్దరు హీరోయిన్లు గెస్ట్ అప్పీయరెన్స్ ముగింపు మరింత కొత్తగా అనిపిస్తుంది. ముందుగా చెప్పినట్లు చెప్పుకోవడానికి పెద్ద కథ లేకపోయినా.. సినిమా చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉంటాం. ఎలాంటి అంచనాలు లేకుండా.. కొత్తదనం ఆశించకుండా సినిమాకు వెళితే మాత్రం కచ్చితంగా నచ్చుతుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463